TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 220 | ఆదివారం 02-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## చెరువుల పునరుద్ధరణతో మారుతున్న రూపురేఖలు

### నల్ల చెరువు పునరుద్ధరణపై సిఎం రేవంత్ హర్షం

చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం ఎంతో సంతృప్తినిచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని చెరువులకు జీవం పోస్తూ, భావి తరాలకు మెరుగైన భవిష్యత్తును అంకితం చేస్తున్న హైడ్రా పనితీరును ఆయన అభినందించారు. ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి అహర్నిశలు శ్రమించిన హైడ్రా అధికారులకు, సిబ్బందికి సీఎం రేవంత్ రెడ్డి తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదని, అది భావి తరాల భవిష్యత్తును భద్రపరచడమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి చెరువును కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. ప్రతి అంగుళం ప్రజా ఆస్తిని సంరక్షిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీఎం చెప్పారు. నగరంలోని జలవనరుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ



## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

తలసరి ఆదాయం **రూ.4,18,931కు చేరిక** | సిఎం రేవంత్ రెడ్డి **వెల్లడి**

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం

## 'నాకు 15 ఏళ్లే..

### క్షమించండి మోదీజీ'



"నాకు 15 ఏళ్లే.. మోదీజీ క్షమించండి" అంటూ ఒక బాలిక మాట్లాడిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. పేపర్‌లీక్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నిరసనల్లో భాగంగా ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు ఆ బాలికపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తన తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్పినట్లు తెలుస్తోంది.

2లో

## సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు

### శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



2లో

## ఆడబిడ్డల థింసా నృత్యం..

### రాష్ట్రానికే గర్వకారణం: చంద్రబాబు



అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆడబిడ్డలు ప్రదర్శించిన థింసా నృత్యం రాష్ట్రానికే గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 13 వేల మందికిపైగా నృత్యం చేసి.. ప్రపంచ రికార్డు నెలకొల్పారని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ప్రదర్శన మన సంప్రదాయాలు, భవిష్యత్ ఆకాంక్షలను చాటి చెప్పిందన్నారు. అద్భుత ప్రదర్శన చేసిన మహిళలు, చిన్నారులకు, వారి గురువులకు ధన్యవాదాలు తెలిపారు. మన వారసత్వం అభివృద్ధి పథంలో వెళ్లడమే నిజమైన ' వికాస్ భీ - విరాసత్ భీ' స్ఫూర్తి అని అన్నారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

### అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ



ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా

2లో

- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం

## జాతీయత పరిశీలించిన తర్వాతే విదేశీయుల డిపోర్టేషన్



2లో

దిల్లీ: జాతీయత నిర్ధరించుకున్నాకే విదేశీయులను వారి స్వదేశాలకు డిపోర్ట్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ఎవరైనా వ్యక్తుల జాతీయతను ధృవీకరించడానికి విదేశాలు అంగీకరించకపోతే వారిని బహిష్కరించడం. సాధ్యం కాదని పేర్కొంది. అస్సాంలో విదేశీయులుగా ప్రకటించిన వ్యక్తులను బహిష్కరించకుండా..

## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు



2లో

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్

2లో

## తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది: మంత్రి తుమ్మల



హైదరాబాద్: తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం నిర్ణయాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయన్నారు. ఆశావహులు తమ పేర్లను పీసీసీకి పంపాలని సూచించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు త్వరలో చేపడతామన్నారు. వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీని దశలవారీగా పూర్తి చేస్తామని, సహకార సంఘాల పాలకవర్గాల పోస్టులను కూడా భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

### విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ ఛైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ ఛైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు.




2లో

# సంపాదకీయం

## ‘సర్’లో సర్వమూ నిరంకుశత్వమే

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణలో మొదలైన ‘సర్’ (ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ) కార్యక్రమం ప్రజల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఓటర్ కార్డు ఉంది కాబట్టి మా ఓటుకు ఏ ఢోకా లేదని చదువుకున్న మధ్యతరగతి వాళ్ళు, ప్రతిసారీ జరిగినట్లే ఇప్పుడు కూడా ఓటర్ నమోదు జరిగిపోతుందని శ్రామికవర్గ ప్రజలు, అసలిందంతా ముస్లిం ఓటర్లను తీసెయ్యటానికి కాబట్టి మనకేం కాదని ముస్లిమేతరులు భావిస్తున్నారు. ఇప్పటికే బిహార్, బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలను గమనించిన ప్రజలు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు భయాందోళనలో ఉన్నారు.

గత సంవత్సరం ఎన్నికల సంఘం-- దేశం మొత్తం మీద ఈ ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ చేపడతామని, 2002లో ఇటువంటి ప్రత్యేక సవరణ జాబితా విడుదల చేశామనీ, దాని తర్వాత ఇప్పుడు చేస్తున్నామనీ ప్రకటించింది. వెనక్కి తొంగి చూస్తే, అప్పటి జాబితా తయారీకి ప్రచార ప్రయత్నం 1999లో ప్రారంభమైందని, 2003లో జాబితాను ప్రచురించారని తెలుస్తుంది. దీనివల్ల ఓటర్లు ఇబ్బందులు పడిన సమాచారం కానీ, అంతకు ముందు ఓటర్ల జాబితాతో లింకు చేసుకోవాలని, లేక తమ తల్లిదండ్రుల పేర్లతో లింకు చేసుకోవాలని, లేని వాళ్ళు సాక్ష్యాధారాలు ఇవ్వాలనే షరతులు కూడా మనకు అప్పటి వార్తల్లో కనిపించవు.

జరుగుతున్న ప్రత్యేక ‘సమగ్ర’ ఓటర్ల జాబితాలోని షరతులు, రెండు దశాబ్దాల ముందటి జాబితాతో తప్పనిసరిగా లింకు చేసుకోవాలనే నియమం, ఓటర్ల గుర్తింపు పత్రాల సమర్పణ మొదలైనవి మనకి ‘ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950’లో కానీ, ‘ఓటర్ల నమోదు నియమాలు 1960’లో గానీ దొరకవు. ఇవన్నీ ‘అవస రానికి తగ్గట్లు ప్రమాణాలని పెట్టొచ్చు’ అని చట్టంలో ఉన్న నియమాన్ని ఎన్నికల సంఘం విస్తృతంగా, నిరంకుశంగా విస్తరించి తయారుచేసిన ఫలితం.

విదేశీ చొరబాటుదారులు ఓటర్ గుర్తింపు కార్డులు తెచ్చుకుని తమ ఓట్ల ద్వారా రాజకీయాలని శాసిస్తున్నారనే ప్రచారోద్యమం భారతీయ జనతా పార్టీ విపరీతంగా చేస్తూ వస్తోంది. 2018లో అస్సాంకున్న సంక్లిష్ట వలసల చరిత్ర నేపథ్యంలో, ఎప్పటి నుంచో ఒప్పుకున్న డిమాండ్‌ని అనుసరించి రాష్ట్ర పౌరుల జాబితా తయారు చేస్తే, ముస్లింల కన్నా హిందువులు ఎక్కువగా తొలగింపబడ్డారు. దాంతో అసలు ఇక్కడ కాదు, దేశమంతా చొరబడ్డారు అంటూ జాతీయ పౌరుల జాబితా తయారు చేస్తామని 2019లో ప్రకటించారు. పౌరసత్వ చట్టాల్లో మతపరమైన ప్రమాణాలని ప్రవేశపెడితే అంతర్జాతీయ నిరసనతో పాటు దేశవ్యాప్త ప్రతిఘటన రావటంతో కొంత కాలం వెనక్కి తగ్గారు. కానీ, ఈవీఎంలతో పాటు, ఓటర్ల జాబితాను ఎంత తారుమారు చేసినా 2024 ఎన్నికల్లో ఎదురుదెబ్బ తినటంతో, 2025లో ఈ ఆయుధాన్ని కొత్త రూపంలో ప్రచారంలోకి తెచ్చారు. ఓటర్ల జాబితా నుంచి విదేశీ ఓటర్లని ఏరివేస్తామంటూ పౌరసత్వంతో దీన్ని జత చేశారు. ఒకప్పుడు అస్సాంకి మాత్రమే పరిమితమైన ఈ పౌరసత్వ పరీక్షని ఇప్పుడు అందరికీ వర్తింపజేస్తున్నారు. భారత పౌరసత్వ చట్టం బ్రిటిష్ ఇండియా విభజన నేపథ్యంలో ఏర్పడటంతో మొదటి నుంచీ కొన్ని షరతులు ఉంటూ వచ్చాయి. అస్సాం ఒప్పందం తర్వాత, 1986లో తెచ్చిన పౌరసత్వ చట్ట సవరణలో... భారత పౌరులు కావాలంటే పుట్టుకతో పాటు, కనీసం తల్లి గానీ, తండ్రి గానీ పౌరులు అయ్యుండాలనే నిబంధన, ఆ తర్వాత 2003లో తల్లిదండ్రులు ఇద్దరూ కూడా పౌరులు అవటమే గాక, అక్రమ వలసదారులు అయ్యుండకూడదని, అటువంటి వారిని ‘విదేశీయులుగా’ పరిగణించి ‘నిర్బంధ శిబిరాలకు’ తరలించాలనే నిబంధన తెచ్చారు. ఈ సవరణలని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల వాళ్ళు సమర్థించారు.

పౌరులు కాని వాళ్ళు ఓటర్ల జాబితాలో ఉండకూడదు అనే నియమం తప్ప, ఈ పౌరసత్వ చట్టాలకు, పౌరసత్వ నిర్ధారణ ప్రక్రియకు, ఓటర్ల జాబితాతో, దాని సవరణతో ఏ చట్టపరమైన సంబంధం లేదు. అయితే, ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణలో ఈ ‘వంశ పారంపర్యత’ నిరూపణకు కేంద్ర స్థానం ఇచ్చారు. ప్రతి ఓటర్‌ని, 2002 జాబితాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తమ సంబంధాన్ని నిరూపించుకోవాల్సిందిగా కొత్త నియమం తెచ్చారు. అంటే, తాము గానీ, తమ తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతలు 2002 ఓటర్ల జాబితాలో ఉన్నారని చూపెట్టాలి. దీన్నే మాపింగ్ అంటారు. మనం, మన చుట్టాలు 2002 జాబితాలో లేకపోతే మనకి ఎన్నికల సంఘం నుంచి ముసాయిదా జాబితా తయారీ తర్వాత నోటీసు వస్తుంది. అప్పుడు మన స్థానిక ఎన్నికల ఆఫీసర్ దగ్గరికెళ్లి మనం ఇక్కడే పుట్టామనీ, చదివామనీ, లేదా ప్రభుత్వం మనని గుర్తించిందని సరిపడే సాక్ష్యాలని ఎన్నికల సంఘం చెప్పిన 11 పత్రాలు, ఇతర సాక్ష్యాల ద్వారా చూపెట్టి మన అర్హతని నిరూపించుకోవాలి. అలా చెయ్యలేకపోతే, మనం పూర్తి ‘అనుమానాస్పదులు’గా మారతాం.

అందరికీ ఉండే రేషన్ కార్డు, వివిధ రకాల సంక్షేమ కార్డులని, ఎవరైనా డబ్బులిచ్చి సంపాదిస్తారన్న నెపం మీద ఈ 11 పత్రాలలో వాటిని చేర్చలేదు. ఈ పత్రాల్లో అస్సాం పౌరసత్వ జాబితా, ఫారెస్టు రైట్స్ పత్రం, 10వ క్లాస్ సర్టిఫికెట్ అతి తక్కువమందికి ఉంటే.. పర్మినెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్, ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరికీ ఉండవు. అసలు ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఏమిటో ఇప్పటికీ చాలామంది అధికారులకే తెలియదు. రాజస్థాన్‌లో ఉన్నాయని వినికిడి. స్కూలు డ్రాప్‌ఔట్స్‌కి మిగిలిన ఆరింటిలో కుల ధ్రువీకరణ పత్రం కూడా ఉండదు. వీటన్నింటితో పాటు బెంగాల్ ఎన్నికల తర్వాత లాజికల్ డిస్క్రిపెన్సి పేరుతో కొత్త ‘తొలగింపు ప్రమాణాలు’ తెచ్చారు. మన పేరు, వివరాలు, ఓటర్ జాబితాలోనూ, అధికారిక పత్రాల్లోనూ ఏ తప్పులు లేకుండా సరిగ్గా సరిపోవాలి. తల్లులకు, పిల్లలకు మధ్య వయసులో తేడా

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా

లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్దిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమ్మే ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

# ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

**తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు**

**దేశంలోనే నెంబర్ వన్ గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



చ ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆ÷-లనైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆ÷-లనైన్ ఎ÷-లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు.

÷-రతీ రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# జాతీయత పరిశీలించిన తర్వాతే విదేశీయుల డిపోర్టేషన్

మొదటి పేజీ తరువాయి

నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణలో భాగంగా హోంమంత్రిత్వ శాఖ న్యాయస్థానాని (ాబజూతీవఎవ జశీబతీ)కి ఈ విషయాన్ని వెల్లడించింది.

ఒక విదేశీయుడికి శిక్ష లేదా కోర్టు విచారణలు పూర్తయిన తర్వాత.. ఆ వ్యక్తి వద్ద చెల్లుబాటు అయ్యే ప్రయాణ పత్రం లేదా పాస్‌పోర్ట్ ఉండి, వారిపై మరే ఇతర క్రిమినల్ కేసు పెండింగ్‌లో లేనట్లయితే వారిని బహిష్కరించవచ్చని కేంద్రం వెల్లడించింది. వారిని దేశం నుంచి డిపోర్ట్ చేసే ముందు సంబంధిత దేశ రాయబార కార్యాలయం నుంచి జాతీయత ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

ఇక్కడ ఉమ్మివేసి.. విదేశాల్లో పరిశుభ్రంగా ఉంటారా..?

మరో వైపు గతేడాది నుంచి ఇప్పటివరకు అమెరికా మొత్తం 4,840 మంది భారతీయులను వెనక్కి పంపించిందని ఇటీవల విదేశాంగశాఖ వెల్లడించింది. రష్యా సైన్యంలో ఇంకా సుమారు 24 మంది భారతీయులు పనిచేస్తున్నట్లు గుర్తించామని, వారిని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపింది. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా ఇప్పటివరకు 139 మందిని వెనక్కు తీసుకువచ్చామని, మరో 24 మంది ఇంకా అక్కడే ఉన్నారని పేర్కొంది.

# ‘నాకు 15 ఏళ్లే.. క్షమించండి మోదీజీ’

మొదటి పేజీ తరువాయి

“నిరసనల్లో భాగంగా కొందరి ప్రభావానికి లోనైన నేను ప్రధానికి వ్యతిరేకంగా చెడు మాటలు మాట్లాడాను. నా వయసు 15 ఏళ్లు. నేను చేసిన పని క్షమించదగినది కాదు. ఇంతకు ముందెప్పుడూ ఇలా చేయలేదు. ఇక ముందూ చేయను. నా మాటలకు సిగ్గుపడుతున్నాను. యావత్ దేశానికి క్షమాపణలు చెప్తున్నాను. నన్ను క్షమించండి” అని బాలిక ఆ వీడియోలో మాట్లాడింది.

**నిరసనకారులు మన పిల్లలే!**

ఆమెపై నోయిడా పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆమె వ్యాఖ్యలు ప్రధాని పదవిని అగౌరవపర్చేలా, శాంతియుత పరిస్థితులకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ అందిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. అయితే ఆ ఫిర్యాదులో ఆమె వయసు 25 ఏళ్లు అని ప్రస్తావించగా.. వీడియోలో మాట్లాడిన బాలిక తన వయసును 15 ఏళ్లుగా వెల్లడించింది. జంతర్‌మంతర్‌లో నిరసన సందర్భంగా తనను తిట్టిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాని మోదీ ఇన్‌స్టాలో కొన్ని గంటలముందు వీడియో పోస్టు చేసిన సంగతి తెలిసిందే. “యవ్వన దశలో ఇలాంటి తప్పిదాలు జరుగుతుంటాయి. పసితనం అంటే అదే. నేను వాళ్లను క్షమిస్తున్నా” అంటూ మోదీ తన పోస్టులో పేర్కొన్నారు.

తన కుమార్తె మాట్లాడిన భాషపై ఆ అమ్మాయి తల్లి కూడా స్పందించారు. “పోలీసు అధికారులకు ఇప్పటికే క్షమాపణ లేఖ ఇచ్చాం. జరిగినదానికి మేం ఎంతగానో చింతిస్తున్నాం” అని మీడియాతో అన్నారు.ద

# రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

మొదటి పేజీ తరువాయి

వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: అత్యవసర వైద్య చికిత్స కోసం అవయవాలు తరలించేందుకు హైదరాబాద్ మెట్రో అధికారులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్ కిమ్స్‌కు గుండె, ఊపిరితిత్తుల్ని తరలించేందుకు సహకరించారు. వైద్యులు 14 కి.మీ దూరంలోని కిమ్స్‌కు కేవలం 25 నిమిషాల్లో వాటిని విజయవంతంగా చేర్చారు. అత్యవసర ఆరోగ్య కార్యక్రమాల కోసం మెట్రో మద్దతిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్రాణాలు కాపాడే వైద్య చర్యలకూ తమ వంతు సహకారం ఉంటుందన్నారు.

# సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

మొదటి పేజీ తరువాయి




తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు

వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో ’రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ’ అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

# సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో పరవశింప చేయనున్నాయి. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవల వివరాలు..**

సెప్టెంబర్ 15న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.

16న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం.

17న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం,

18న ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం,

19న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహనం

20న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం.

21న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం,22న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం,23న ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం.

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక


# కోనరావుపేట మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

**- సమ సమాజ నిర్మాణం కోసమే ఎమ్మార్పీఎస్ పోరాటం: యెలగందుల భిక్షపతి మాదిగ**
**- కొండాపూర్, ఎగ్లాస్పూర్, వెంకట్రావుపల్లె, శివంగలపల్లిలో ఎమ్మార్పీఎస్ కమిటీల ఎన్నిక**
**- ప్రజా సమస్యలపై పోరాటాలకు యువత ముందుకు రావాలి: ఎమ్మార్పీఎస్**



కోనరావుపేట మండలం/ ప్రజాదివాస్ ఆగస్టు 01
మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసమే ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకుడు, కోనరావుపేట మండల ఇన్చార్జి యెలగందుల భిక్షపతి మాదిగ స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోనరావుపేట మండలంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మరియు అన్ని అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియను చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని ఎగ్లాస్పూర్, శివంగలపల్లి, కొండాపూర్, వెంకట్రావుపల్లె గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యెలగందుల భిక్షపతి మాదిగ మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక రాజీలేని పోరాటాలు చేసి చారిత్రాత్మక ఎస్సీ వర్గీకరణను సాధించుకున్నామని గుర్తుచేశారు. కేవలం వర్గీకరణ మాత్రమే కాకుండా మాదిగలతో పాటు సమాజంలోని సకల పేద వర్గాల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ అనేక ఉద్యమాలు నడిపి పలు సంక్షేమ పథకాలను సాధించి పెట్టిందని కొనియాడారు. సమాజంలో వేళ్లూనుకున్న అసమానతలపై పోరాడుతూ, పీడిత వర్గాల భవిష్యత్తు కోసం ఎమ్మార్పీఎస్ స్వతంత్ర శక్తిగా నిలబడుతుందన్నారు. గ్రామాల్లోని ప్రజా సమస్యలను గుర్తించి మహనీయుల వారసత్వ స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నూతన కమిటీల నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. నూతన తరాన్ని, యువతను ఉద్యమంలోకి ఆహ్వానించి వారిని ఒక శక్తివంతమైన సైన్యంగా తయారుచేసేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల, గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం

**- గ్రామాల అభివృద్ధికి ప్రణాళికల ఏర్పాటు**
**- మండల అభివృద్ధి అధికారి లచ్చాలు**

ముస్తాబాద్/ ఆగస్టు 1 ప్రజా దివాస్





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి లక్షలు ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి 2026-2027 ప్రణాళిక తయార్ పై గ్రామ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి గాను సర్పంచులు కార్యదర్శులు శిక్షణలో పొందిన సూచనల మేరకు గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు చిగురు నరేష్, తాటిపల్లి శంకర్, బిల్లం మురళి, పెద్ది గారి యాదమ్మ, సునీత, రవి, మహేందర్, ఎంపీడీవో ఎంపీ ఓ మండల వ్యవసాయ అధికారి అనూష, ఇరిగేషన్ అధికారి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ

**- ఎస్ఐఆర్ గడువు ఈ నెల 10 వరకు పొడిగింపు**
**- ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ ఆగస్టు 01
ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు.పోలింగ్ స్టేషన్ల హేతుబద్దీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్, ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల పరిధిలో మొత్తం 549 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇందులో వేములవాడ నియోజకవర్గంలో 262, సిరిసిల్ల నియోజకవర్గంలో 287 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు లేవని తెలిపారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 10వ తేదీ వరకు ఎన్నికల సంఘం పొడిగించిందని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, ఇప్పటికే జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ 87.42 శాతం పూర్తయిందని వివరించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని, అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదై ఉండరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం-6 ద్వారా, అదే నియోజకవర్గం లేదా ఇతర నియోజకవర్గానికి ఓటును బదిలీ (షిఫ్టింగ్) చేసుకోవాలనుకునే వారు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆగస్టు 17వ తేదీ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఈ దరఖాస్తులను సమర్పించవచ్చని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకారం అందించాలని అన్నారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి.కుమారి, పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ విభాగం నాయబ్ తహసీల్దార్ రెహమాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లాంగ్ జంపింగ్ పోటీల్లో నామాపూర్ విద్యర్థులు ప్రథమ స్థానం

**- అభినందించిన అధ్యాపక బృందం**



ముస్తాబాద్/ ఆగస్టు1 ప్రజా దివాస్
జిల్లా స్థాయి అండర్-12 400 మీటర్లు (గర్ల్స్) మరియు అండర్ -12 (గర్ల్స్ అండ్ బాయ్స్) లాంగ్ జంప్ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ నామపూర్ విద్యార్థులు ప్రథమ స్థానం రాజన్న సిరిసిల్ల జిల్లా లో బతుకమ్మ ఘాట్ గ్రౌండ్ లో జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ - 2026లో జడ్.పి.హెచ్.ఎస్ నామాపూర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14 గర్ల్స్ 400 మీటర్ల విభాగంలో షేక్ సఫా ప్రథమ స్థానం మరియు స్టాండింగ్ లాంగ్ జంప్ గర్ల్స్ ఢ బాయ్స్ విభాగంలో మెరుగు స్పందన మరియు తుడుం పృథ్వి ప్రథమ స్థానం సాధించి ఆగస్టు 7న హనుమకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.అలాగే పాఠశాల విద్యార్థులు అయిన గుగ్గిళ్ల ప్రసన్న స్టాండింగ్ లాంగజంప్ లో ద్వితీయ స్థానం, తడెపు వర్శిని 60 మీటర్ల పరుగు లో తృతీయ స్తానం సాధించినందుకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ మెరిట్ సర్టిఫికెట్ అందజేసింది. రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులను మరియు పిటీ కుంట శ్రీనివాస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రముఖులు అభినందించారు.

# నేటి నుంచి పెన్ డౌన్ , ఘూటడౌన్ కార్యక్రమాలు

**- కొనసాగుతున్న విబి జీ రాంజీ(ఉపాధిహామీ)ఉద్యోగుల నిరసనలు**
**- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**



ముస్తాబాద్/ ఆగస్టు 1 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల, తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ ) పిలుపు మేరకు గత 20 సంవత్సరాలుగా ఈజీఎస్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో వివిధ హోదాల్లోపనిచేస్తున్న విబి -జి రామ్ జి ఉద్యోగులకు ప్రభుత్వం 02-02-2024న ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు పే స్కేల్ అమలు చేయలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. పే స్కేల్ తో పాటు ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోస,రాష్ట్రవ్యాప్తంగా జూలై 30 నుంచి ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు ఆగస్టు 4 వరకు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూలై 31 నుంచి విబి -జి రామ్ జి ఉద్యోగులు పెన్ డౌన్ మరియు షూటడౌన్ నిరసన కార్యక్రమాలు ముస్తాబాద్ మండల అభివృద్ధి కార్యాలయాల్లో కొనసాగుతున్నాయని ఉద్యోగులు ఏపీఓ ఆనంద్ టెక్నికల్ రమేష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ ఉద్యమానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్డీఓ, డీపీఓ తదితర అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు తక్షణమే పే స్కేల్ అమలు చేయడం, అర్హత ఆధారంగా పదోన్నతులు,వేతనాలు, ఇతర ఉద్యోగ సంబంధిత హక్కులను కల్పించడం, ఉద్యోగ భద్రతతో పాటు సేవా నియమావళిని అమలు చేయడం, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చడం, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఎఫ్ టి ఈ ఉద్యోగులుగా మార్చి వారికి పే స్కేల్ అమలు చేయాలనితమ న్యాయమైన డిమాండ్లుసాధించుకునేంతవరకు మా ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తామని, 3-8-2026 రోజున కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ హైదరాబాదులో శాంతియుత నిరసన మంత్రులకు వినతి పత్రాలు అందజేత 4-8-2026 రోజున ప్రగతి భవన్ లో మంత్రులను కలిసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అందుకు తోటి ఉద్యోగులందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముస్తాబాద్ ఏపీఓ ఆనంద్ టెక్నికల్ రమేష్ శ్రీనివాస్ సాయి కృష్ణ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ చందు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు గుడిసెల రమేష్, ప్రధాన కార్యదర్శి వీ.గూ. జమీల్, అదనపు కార్యక్రమ అధికారి అధ్యక్షులు రాపోలు నాగరాజు, జుజల అధ్యక్షులు ఎస్.కె. అర్షద్ పాషా, టెక్నికల్ అసిస్టెంట్ల బాధ్యులు మంచికట్ల శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ల బాధ్యులు అహ్మద్, ఐ=ణూా సిబ్బంది అరుణ్, తిరుమలేష్, వెంకటేష్, మహిళ సభ్యులు గంగజల, మాధవి, అశ్విని, తబితా, వనజతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎదీ-+ =ూవీ + సిబ్బంది పాల్గొన్నారు.

# పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన వేములవాడ బార్ కార్యవర్గం

**- పలు సమస్యలపై వినతి...**





వేములవాడ/ ప్రజాదివాస్ ఆగస్టు 01
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిపాలన న్యాయమూర్తి ఎన్.తుకారం జీని శనివారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్ ఆధ్వర్యంలో బార్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శివుడి ప్రతిమను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించగా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తాను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జడ్జి ప్రేమలత, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పెంట రాజు, వేముల సుధాకర్ రెడ్డి, ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షులు గొంటి శంకర్,జాయింట్ సెక్రటరీ కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, మారుముఖం అనిల్ కుమార్, ఒద్యారపు వేణు కుమార్, వడ్లకొండ శ్రీకాంత్, ఉల్లెందుల అనిల్, మహిళా న్యాయవాదులు తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత ఉన్నారు.

## బీజేపీ కార్యకర్తలపై దాడి చేశారంటూ ఆరోపిస్తూ జిల్లా అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో సీఐపై ఫిర్యాదు

**- పట్టణ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసన**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 01




వేములవాడలో రైతుల ధాన్యం బకాయిల చెల్లింపుల కోసం బీజేపీ చేపట్టిన నిరసన సందర్భంగా తమ కార్యకర్తలపై పట్టణ సీఐ దాడి చేశారని ఆరోపిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గోపి, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తలపై పోలీసులు అనవసరంగా బలప్రయోగం చేశారని ఆరోపించారు. ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ నందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన డీఎస్పీ శ్రీనివాసులు, సీసీటీవీ, వీడియో ఆధారాలను పరిశీలించి వాస్తవాలు నిర్ధారించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎలక్ట్రికల్ ఆటోలు వస్తే ఆటో కార్మికుల బతుకులు రోడ్డున పడతాయి

**- ఆటో డ్రైవర్ల దినోత్సవంలో సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన**

**- సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

వేములవాడ /ప్రజాదివాస్ ఆగస్టు 1

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద శనివారం ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆటో కార్మికుల భవిష్యత్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.పట్టణంలో వందలాది కుటుంబాలు ఆటో వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎలక్ట్రికల్ ఆటోలు వేములవాడకు వస్తే ప్రస్తుతం ఆటోలు నడుపుతున్న కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వం ముందుగా ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కార్మికుడికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ఆటో కార్మికులతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) దేవునూరు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు డ్రైవర్లు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ వంటి పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.అనంతరం ఆటో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి డ్రైవర్ల దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్, ఎంవీఐ వంశీధర్,



ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి మరిపెల్లి రాజు, కార్యదర్శి అక్కెనపల్లి శ్రీనివాస్, కోశాధికారులు ఎస్.కే. సాబీర్, ఊళ్లేందుల మల్లేశం, ఉపాధ్యక్షులు నలిగేటి లింగయ్య, బొడ్డు లక్ష్మణ్, ఎస్.కే. యూసుఫ్, సయ్యద్ అన్వర్, మారంపల్లి రాజయ్య, సందెల దేవయ్య, దుంపేట నరసయ్య, బొజ్జ సోజన్, నగరపు చిరంజీవి, ఆర్గనైజర్లు ఎస్.కే. నజీర్, ఎండీ హాజీ, సగ్గు శ్రీకాంత్, సుంకపాక రవి, ఎంఏ ఫసి, గోనె ప్రభాకర్, బుర్ర శీను, తాళ్లపల్లి తిరుపతి, సబ్బని కృష్ణ, లస్కర్ రాము, గుంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

**- స్నేహం వ్యక్తిత్వ వికాసానికి మూలస్తంభం: కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ వెంకట కృష్ణ**

వేములవాడ/ప్రజాదివాస్ ఆగస్టు 01




వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. విద్యార్థుల్లో స్నేహభావం, పరస్పర గౌరవం, సహకారం, సామాజిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ఒకరికొకరు స్నేహ బంధాలను (ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు) కట్టుకుని తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, ఆటపాటలు అలరించాయి.పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ మాట్లాడుతూ స్నేహం అనేది జీవితాంతం నిలిచే అమూల్యమైన బంధమని, మంచి స్నేహితుడు వ్యక్తిత్వ వికాసానికి బలమైన ఆధారంగా నిలుస్తాడని పేర్కొన్నారు. డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, నాయకత్వ లక్షణాలు, సహకారం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించడం కూడా విద్యాసంస్థల బాధ్యత అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మంచి స్నేహితుడి లక్షణాలు, నిజాయితీ, బాధ్యత గురించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పొలిసింగ్ పై దృష్టి సారించాలి.

**- ప్రజలకు మరింత చేరువగా పోలీస్ విధులు ఉండాలి.**

**- మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నివారణకు గ్రామీణ యువతలో చైతన్యం పెంపొందించాలి.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..**

వేములవాడ/ప్రజాదివాస్ ఆగస్టు 01



నేరాల నియంత్రణే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు.శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు.కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విపివోలు గ్రామాల్లో పర్యటిస్తూ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరేలా సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు , సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం... 17వ పోలీస్ బెటాలియన్ సిబ్బంది 10 కి.మీ. పరుగులు

**- 17వ పోలీస్ బెటాలియన్‌లో 10 కి.మీ. రన్నింగ్ నిర్వహణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ప్రజాదివాస్ ఆగస్టు 01




రాజన్న సిరిసిల్ల జిల్లా 17వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో ఈ రోజు బెటాలియన్ సిబ్బందికి 10 కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమంను బెటాలియన్ కమండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ ఆదేశాల మేరకు నిర్వహించారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణను మరింత పెంపొందించే లక్ష్యంతో ఈ రన్నింగ్ నిర్వహించబడింది.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, ప్రతి పోలీసు ఉద్యోగి విధుల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరచాలంటే శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అందుకోసం సిబ్బంది ప్రతిరోజూ వ్యాయామం, రన్నింగ్ వంటి ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ 10 కి.మీ. రన్నింగ్‌లో బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని నిర్ణీత దూరాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

## డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో నైపుణ్యమే ప్రాణరక్షణకు బలం.. 17వ పోలీస్ బెటాలియన్‌లో శిక్షణ విజయవంతంగా ముగింపు

**- శిక్షణ పూర్తి చేసిన పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసిన 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి ఛటర్జీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ ఆగస్టు 01

17వ పోలీస్ బెటాలియన్, తెలంగాణ స్పెషల్ పోలీస్ (ఎ+ఖా), రాజన్న సిరిసిల్లలో మూడు రోజుల పాటు నిర్వహించిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది.ముగింపు కార్యక్రమానికి 17వ బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందిన పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. విపత్తులు, వరదలు, అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడడంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన, నైపుణ్యం ప్రతి పోలీసు సిబ్బందికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 31 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి కమాండెంట్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్సంజీవ రెడ్డి, ాణ=ఖీ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బండి శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు శిక్షణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందిస్తూ, విపత్తుల సమయంలో సమన్వయంతో, ధైర్యంగా, వేగంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.మూడు రోజుల పాటు




నిర్వహించిన ఈ శిక్షణలో వరద సహాయక చర్యలు, రెస్క్యూ ఆపరేషన్లు, ప్రథమ చికిత్స, బాధితుల తరలింపు, విపత్తుల నిర్వహణలో ఆధునిక పద్ధతులపై సిద్ధాంతపరమైన, ప్రాయోగిక శిక్షణ అందించబడింది. ఈ శిక్షణ ద్వారా పోలీసు సిబ్బంది అత్యవసర పరిస్థితులను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నారని అధికారులు తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాదివాస్ ఆగస్టు 01

హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్ తుకారాంజీ కి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి.పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె శనివారం స్వాగతం పలికారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి.లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి.మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి చారి, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.



# వేములవాడలో రోడ్డెక్కిన బీజేపీ నేతలు..

## వడ్లను రోడ్డుపై పోసి నిరసన, తెలంగాణ చౌక్‌లో ఉద్రిక్తత

- రైతుల ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలి: వేములవాడలో బీజేపీ ధర్నా
- రైతుల బకాయిల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులా?: ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ నేతలు
- వేములవాడ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 01

వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ వద్ద రైతులకు నిలిచిపోయిన ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా పరిధిలో ఇటీవల వెలుగుచూసిన వడ్ల కుంభకోణం కారణంగా ఎంతోమంది పేద రైతులకు ఇప్పటికీ రావాల్సిన చెల్లింపులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, నిలిచిపోయిన ధాన్యం సొమ్మును తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు వరి ధాన్యాన్ని రహదారిపై పోసి ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా పెద్దెత్తున నినాదాలు చేశారు. దీంతో తెలంగాణ చౌక్ పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ధర్నా కారణంగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలగడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలను, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల చర్యను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాసమస్యలపై, రైతుల హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడటం సరికాదని దుయ్యబట్టారు. అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని, రైతులకు న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

# రూ.87 కోట్ల ధాన్యం పక్కదారి!..జగిత్యాల లో మూడు రైస్ మిల్లుల్లో విజిలెన్స్ తనిఖీలు

- యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు




జగిత్యాల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 01

జగిత్యాల జిల్లాలో సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. జిల్లాలోని మూడు రైస్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహించి సుమారు రూ. 87 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని మాయం చేసినట్లు తేల్చారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ బసవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ఎస్. జితేందర్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ సాయి రైస్ మిల్, శ్రీ లక్ష్మీ బాలాజీ ఇండస్ట్రీస్, లక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్‌లో తనిఖీలు నిర్వహించారు. సుమారు రూ. 87 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టినట్లు నిర్ధారించారు. అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లుల యాజమాన్యాలపై కలెక్టర్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఆగస్ట్ 1 నుంచి కొత్త బ్యాంకింగ్ రూల్స్.. పూర్తిగా నిబంధనల్లో మార్పులు.. కేవైసీ నుంచి క్రెడిట్ కార్డుల వరకు..

ప్రజాదివాస్ /ఆగస్టు 01

రేపటి నుంచి ఆగస్ట్ నెల ప్రారంభం కాబోతోంది. కొత్త నెలలో నూతన ఆర్థిక నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ ఖాతాదారులకు సంబంధించి అనేక కొత్త రూల్స్ రాబోతున్నాయి. ఈకేవైసీ, క్రెడిట్ కార్డు నిబంధనలు, బ్యాంక్ సర్వీస్ ఛార్జీలలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇక ఐటీఆర్ ఫైలింగ్ గడువు ముగియనుంది. అలాగే ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం జరగనుంది. ఆగస్ట్ నుంచి ఆర్థిక విషయాలను ప్రభావితం చేసే ఎలాంటి మార్పులు అమల్లోకి రాబోతున్నాయనేది ఒకసారి చూద్దాం.

### ఆగస్ట్ నుంచి కొత్త మార్పులు

-ఆగస్ట్ 1 నుంచి కొన్ని బ్యాంకులు సర్వీస్ ఛార్జీల్లో మార్పులు చేశాయి. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎస్ఎంఎస్ ఛార్జీలను సవరించింది. ఒక్కో మెస్సేజ్‌కు 0.3 చొప్పున వసూలు చేయనుంది. -ఇక క్రెడిట్ కార్డులకు సంబంధించి కొత్త మార్పులు రాబోతున్నాయి. ఆర్బీఐ నిబంధనల ప్రకారం చెల్లించని కన్వీనియన్స్ ఫీజులు, జరిమానాలు, పన్నులను బకాయి ఉన్న క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లపై ఫైనాన్స్ ఛార్జీలను లెక్కించేటప్పుడు చేర్చకూడదు. దీని వల్ల చెల్లించని బ్యాలెన్స్‌లను ముందుకు తీసుకువెళ్లే కస్టమర్లకు రివాల్వింగ్ క్రెడిట్ ఖర్చు తగ్గుతుంది. ఇక కొన్ని బ్యాంకులు ఆగస్టు నుండి క్రెడిట్ కార్డ్ రివార్డ్ ప్రోగ్రామ్‌లు, వార్షిక ఫీజులు, ఇతర ఛార్జీల్లో మార్పులు చేస్తున్నాయి. -కేంద్ర ప్రభుత్వం సెంట్రలైజ్డ్ ఈకేవైసీ వ్యవస్థ 2.0ను ఆగస్ట్ నుంచి అమలు చేయనుంది. ఇందులో భాగంగా ప్రతీసారి కేవైసీ కోసం ఆధార్, పాన్ లాంటి డాక్యుమెంట్లను సమర్పించాల్సిన అవసరం లేదు. మీ సమ్మతితో బ్యాంకులు ఆటోమేటిక్‌గా సెంట్రలైజ్డ్ డేటా బేస్ నుంచి వివరాలను తీసుకుని కేవైసీ పూర్తి చేస్తాయి. గుర్తింపు ధృవీకరణను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంకులు, మ్యూచువల్ ఫండ్, బ్రోకరేజీ, ఇతర ఆర్థిక సంస్థలు ఈ వ్యవస్థలో భాగస్వామ్యం అవుతాయి. కేవైసీ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. బీమా సంస్థలు కూడా రాబోయే రోజుల్లో ఇందులో



చేరనున్నాయి. ఇప్పటివరకు కేవైసీ ప్రక్రియ చాలా సమయం పట్టేది. ఇప్పుడు ఆ సమయం తగ్గి నిమిషాల్లోనే కేవైసీ ప్రక్రియ పూర్తవుతుంది. -ఇక ఆగస్ట్ 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం జరగనుంది. ఆగస్ట్ 5న ఆర్బీఐ ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రకటించనుంది. వడ్డీ రేట్లు, ద్రవ్య లభ్యత పరిస్థితులపై ఆర్బీఐ తన విధానాన్ని ప్రకటించనుంది. వడ్డీ రేట్లలో సవరణలు జరిగితే రుణ రేట్లు, రుణాల ఈఎంఐలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రభావితం చూపిస్తాయి.

# ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన డిడబ్ల్యుఓ..



వేములవాడ /ప్రజాదివాస్ ఆగస్టు 01

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి (ఇందిరానగర్) అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి( డిడబ్ల్యుఓ) లక్ష్మీరాజం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అర్బన్ సెక్టార్ అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రీ-స్కూల్ పిల్లల హాజరును పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఫుడ్ స్టాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మ, ఇందిరానగర్ అంగన్వాడి టీచర్ గుడిసె పద్మతో పాటు అర్బన్ సెక్టార్‌కు చెందిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇరికించబోయి..ఈగల్ టీం కానిస్టేబుల్ తానే ఇరుక్కున్నడు ..కరీంనగర్ జిల్లాలో ఘటన

- భూ వివాదంలో ప్రత్యర్థికి చెందిన రైతు సేవా కేంద్రంలో ..
- కిలో గంజాయి పెట్టించిన ఈగల్ కానిస్టేబుల్
- మిగిలింది తన ఇంట్లో దాచడంతో పట్టుకున్న పోలీసులు

కరీంనగర్ జిల్లా /ప్రజాదివాస్ ఆగస్టు 01

ఓ వ్యక్తిని గంజాయి కేసులో ఇరికించేందుకు ప్రయత్నించిన 'ఈగల్' టీం కానిస్టేబుల్ చివరకు.. తన ఇంట్లోనే గంజాయితో పట్టుబడ్డాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలో జరిగింది. కరీంనగర్ రూరల్ ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం... సీతారాంపూర్ గ్రామానికి చెందిన టీజీఎస్పీ కానిస్టేబుల్ మేడబోయిన నాగరాజు కరీంనగర్ ఈగల్ టీంలో పనిచేస్తున్నాడు. నాగరాజుకు గతంలో చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తోడేటి శ్రీనివాస్తో పరిచయం ఏర్పడింది. శ్రీనివాస్కు అదే గ్రామానికి చెందిన మట్టా శ్రీనివాస్రెడ్డితో భూతగాదాలు ఉన్నాయి. ఈ పంచాయితీ ఎంతకూ పరిష్కారం కాకపోవడంతో శ్రీనివాస్ రెడ్డిపై ఏదైనా కేసు పెట్టించి జైలుకు పంపించాలని ప్లాన్ చేశారు. తోడేటి శ్రీనివాస్, సదానందం, ఆనంద్, ఆకాష్తో కలిసి కానిస్టేబుల్ నాగరాజు తనకు తెలిసిన స్మగ్లర్లతో గంజాయి తెప్పించాడు. అందులోంచి కిలో గంజాయిని ఇందుర్తిలోని శ్రీనివాస్రెడ్డికి చెందిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో పెట్టించాడు. తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చి శ్రీనివాస్ రెడ్డిపై చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో గంజాయి కేసు నమోదయ్యేలా చేశారు. అయితే శ్రీనివాస్ రెడ్డిని ఇరికించేందుకు తెప్పించిన గంజాయిలో మరో




370.96 గ్రాములను నాగరాజు సీతారాంపూర్లోని తన ఇంట్లోనే దాచుకున్నాడు. శ్రీనివాస్ రెడ్డిపై నమోదైన కేసు విచారణలో భాగంగా... నాగరాజు ఇంట్లో గంజాయి ఉన్నట్లు తెలిసింది. దీంతో కొత్తపల్లి పోలీసులు నాగరాజు ఇంటిపై దాడి చేసి, 370.96 గ్రాముల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వెల్లడించారు.

# అకాల వర్షానికి పాక్షికంగా కుప్ప కూలిన ఇల్లుని సందర్శించిన

- ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా




ముస్తాబాద్/ ఆగస్టు 1 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొరాయిపల్లె గ్రామంలో మొన్నటి రోజున అకాల వర్షానికి మహమ్మద్ లాల్ బి ఇల్లు పాక్షికంగా కూలిపోవడం జరిగిందని గజ్జెల రాజు బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పి .ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని బాధితుల పరిస్థితిని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి కి తెలియ జేయగా వారికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటమాంటే వెంటనే బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయమని అధికారులకు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిరుదొడ్డి భాను, బద్దిపడిగే మహేష్, శెంకర్,రాజానర్సు, మొట్టెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో స్నానానికని వెళ్లి కోనేరులో పడి వ్యక్తి దుర్మరణం

మెట్‌పల్లి పట్టణం/ప్రజాదివాస్ ఆగస్టు 01

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ కోనేరులో పడి ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఇందిరానగర్‌కు చెందిన కాంపల్లి పోచయ్య (68) స్నానం చేసేందుకు కోనేరు వద్దకు వెళ్లగా, ప్రమాదవశాత్తు అందులో పడి నీటమునిగి ప్రాణాలు కోల్పోయాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. వృద్ధుడి మృతితో ఇందిరానగర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి.



## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ జూలూరు సుధాకర్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, రంగ రమేష్ గౌడ్, సలీం, చింతల రవీందర్ గౌడ్, శ్రీధర్, సేవాదళ్ యూత్ అధ్యక్షుడు నర్సల్లా మహేష్, యువ నాయకులు బండారి శ్రీకాంత్, సయ్యద్ ఇమ్రోజ్, ఆబేద్, నిరంజన్, శశి, రాహుల్, ఆకాష్, రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎల్‌ఏల అభినందన సభ విజయవంతం..

**-100 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలి: కాంగ్రెస్ నాయకులు**

ప్రజాదివాస్



కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏల అభినందన సమావేశం శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరై ఇప్పటివరకు 80 శాతం పనిని పూర్తి చేసిన బీఎల్‌ఏలు, పార్టీ శ్రేణులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మిగిలిన 20 శాతం పనిని కూడా త్వరితగతిన పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించేలా ప్రతి బీఎల్‌ఏ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి, కామారెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేనీ సందీప్, మండల అధ్యక్షులు రాజా గౌడ్, నవసిలాల్ నాయక్, నరేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, ఆశ బోయిన శ్రీనివాస్, పాత రాజు, అంకం కృష్ణారావు, పండ్ల రాజు, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, యాదవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి యం ని మర్యాదపూర్వకంగా కలిసిన రత్నకుమార్

ప్రజాదివాస్




కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా సిహెచ్. వెంకటరమణ నియమంతులైనరు . ఈ సందర్భంగా ఆగస్టు ఒకటి శనివారం జిఎం కార్యాలయంలో జి ఎం గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ. ఈ సందర్భంగా జిఎం ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ రత్న కుమార్.

# ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్**

వేములవాడ/ ప్రజాదివాస్ ఆగస్టు 01

వేములవాడ పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ మరియు స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఐవీసూ) డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో రోగులకు అందించే వైద్య సేవలకు వసూలు చేసే రుసుముల పట్టికను అందరికీ కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. ఆసుపత్రిలో పనిచేసే వైద్యుల వివరాల బోర్డులు, బయో మెడికల్ వేస్ట్, పొల్యూషన్ సర్టిఫికేట్లు, సిబ్బంది ధ్రువపత్రాలు తనిఖీ అధికారులకు చూపించాలని, ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లలో గర్భిణులకు సేవలు అందించే సమయంలో ్రాజూచీణు చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా తీవ్ర నేరమని హెచ్చరించారు. స్కానింగ్ గది, వేచి ఉండే హాళ్లలో 'ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు' అనే హెచ్చరిక బోర్డులను తప్పక ఏర్పాటు చేయాలన్నారు. కేవలం అనుమతి పొందిన రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే స్కానింగ్ నిర్వహించాలని తేల్చిచెప్పారు. ఫామ్-ఎఫ్ రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తూ, ప్రతి నెలా 5వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించిన డీఎంహెచ్‌ఓ, తనిఖీల్లో అనుమతులు లేకుండా నడుపుతున్నట్లు గుర్తించిన రెండు డయాగ్నస్టిక్ సెంటర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సెక్షన్ ఇంచార్జ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంకెపల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

**- భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ ఆధ్వర్యంలో భూమిపూజ**

వేములవాడ ప్రజాదివాస్/ ఆగస్టు 01

వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణే లక్ష్యంగా ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి పరశురామ్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించి భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదటి దశలో భాగంగా





గ్రామంలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు మరియు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తొలి ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరశురామ్ మాట్లాడుతూ.. నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భూగర్భ జలాలను పెంపొందించి బోర్లు ఎండిపోకుండా, భావితరాలకు నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకునేలా గ్రామస్థులకు అవగాహన కల్పించడంతో పాటు, పంచాయతీ తరఫున అవసరమైన సాంకేతిక సాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్, ఉపసర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు అజీజ్, నాగుల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల 35వ వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ

**- రూ. 5 లక్షల నిధులతో మురికికాల్వ, సీహెచ్‌సీ పనులు ప్రారంభించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ ఆగస్టు 01

సిరిసిల్ల పట్టణంలోని 35వ వార్డు పరిధిలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి భూమిపూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వార్డులో శిథిలావస్థకు చేరిన మురికినీటి కాలువ సమస్యను స్థానిక కౌన్సిలర్ బత్తుల రమేష్ తమ దృష్టికి తెచ్చిన వెంటనే స్పందించినట్లు తెలిపారు. మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి రూ. 3 లక్షల నిధులతో మురికి కాలువ, కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. అలాగే సుందరయ్య నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో రూ. 2 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ప్రణాళికాబద్ధంగా అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతూ, సిరిసిల్ల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు బత్తుల రమేష్, ఎలుక వెంకటేశం, మాజీ వైస్ ఛైర్మన్ మంచె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్, రిక్కమల్లె





సంపత్, బత్తుల వనజ, మున్సిపల్ డీఈ వాణి, వైద్యాధికారులు, పురపాలక, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వరద కాలువకు నీరు విడుదల చేసిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారినీ కలసి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు

వేములవాడ నియోజకవర్గం/ ప్రజాదివాస్ ఆగస్టు 01

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి,భీమారం, కథలాపూర్ మండలాతో పాటు బాల్కొండ నియోజకవర్గనికి, చుట్టు పక్కల ప్రాంతాలకు ఉపయోగ పడే వరద కాల్వకు 1 టిఎంసి నీరు విడుదల చేయాలని నిన్న రాత్రి మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారినీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కోరడం జరిగింది..వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వరద కాల్వకు ఎల్లంపల్లి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు..అధికారులు నిన్న రాత్రి విద్యుత్ అధికారుల సమన్వయంతో



శనివారం ఉదయం ఎల్లంపల్లి నీటిని రాంపూర్ పంపు హౌస్ ద్వారా విడుదల చేయడం జరిగింది...వరద కాల్వకు నీరు విడుదల చేయడం ద్వారా కాల్వలో నీరు ఉండి భూగర్భ జలాలు పెరగడానికి ఆస్కారం ఉంది.. కాగా



నీరు విడుదల చేయడం పట్ల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారినీ కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ధన్యవాదాలు తెలియజేశారు..

# వాసవీ వృద్ధాప్య పెన్షన్స్ ఆర్యవైశ్య సంఘం పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో

**– పేద ఆర్యవైశ్యుల్లోని 10 కుటుంబాలకు ఉచిత పెన్షన్ పంపిణీ**

ప్రజాదివాస్



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది ఒక్కో కుటుంబానికి 750:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 7,500–00 పంపిణీ జరిగింది వితరణచేసినవారు నందిగామ సమీపం చింతలపాడు వాస్తవ్యులు చందర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గా మండలం యం.ఇ.వో గా పనిచేసి రిటైర్మెంట్ అయి ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తున్న శ్రీ కొప్పు రాధాకృష్ణమూర్తి వారి ధర్మపత్ని స్వర్గీయ కొప్పు కస్తూరి దేవి (ప్రభుత్వ పాఠశాల గ్రేడ్ 1 హిందీ పండిట్) వారిని స్మరించుకుంటూ వారి కుమారులు కోడళ్ళు మరియు మనుమలు మనుమరాళ్ళు సౌజన్యం తో వారి కుటుంబం తరపున స్థానికంగా ఉన్న వారి అన్న కుమారుడు శ్రీ కొప్పు యల్లమంద అంబారుపేట వారి చేతుల మీదుగా పంపిణీ జరిగింది

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పబ్బతి జనార్దనరావు మహంకాళి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

# విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల నిర్మూలనకు జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యక్రమం..

ప్రజాదివాస్

పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ, ఈకో ఫాన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శనివారం విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల గుర్తింపు, అవగాహన, నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఉదయ్ భాస్కర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్ (పరిపాలన), నవీన్ కుమార్ (ఎంఎంటీఓ), కృష్ణ (హోంగార్డ్స్), సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో పెరిగిన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలను అధికారులు, సిబ్బంది స్వయంగా గుర్తించి తొలగించారు. అనంతరం సిబ్బందిని నాలుగు బృందాలుగా విభజించి కలుపు మొక్కల నిర్మూలన చేపట్టగా, అత్యధికంగా మొక్కలను తొలగించిన బృందాలకు ఈకో ఫాన్ సొసైటీ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వయ్యారి భామ, కత్తెర ఆకు, మహావీర, ముళ్ల అలం వంటి విదేశీ దురాక్రమణ మొక్కలను తొలగించారు. అలాగే ఆయా మొక్కలను గుర్తించే విధానం, వాటివల్ల పర్యావరణం, వ్యవసాయం, జీవవైవిధ్యానికి కలిగే నష్టాలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విదేశీ దురాక్రమణ మొక్కలు అడవులు, వ్యవసాయ భూములు, పశువుల మేత భూములు, నీటి వనరులకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని, వాటిని సకాలంలో గుర్తించి నిర్మూలించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకో ఫాన్ సొసైటీ వ్యవస్థాపకులు మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ, విదేశీ దురాక్రమణ మొక్కలు స్థానిక వృక్షజాలాన్ని నాశనం చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. ప్రారంభ దశలోనే వాటిని నిర్మూలిస్తే తెలంగాణ సహజ సంపదను, స్థానిక జీవవైవిధ్యాన్ని సమర్థవంతంగా కాపాడవచ్చని వివరించారు. కార్యక్రమం ముగింపులో




పోలీసులు, ఈకో ఫాన్ సొసైటీ సభ్యులు "దురాక్రమణ విదేశీ కలుపు మొక్కలకు థంబ్స్ డౌన్" అనే సందేశంతో ప్రతీకాత్మకంగా నిరసన తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో ముందుకు వచ్చి విదేశీ దురాక్రమణ మొక్కల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నవజాత శిశువుకు తల్లిపాలే రక్షణ కవచం

**– జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లేనినా**

ప్రజాదివాస్



కొత్తగూడెం : బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ఆ తర్వాత మరో సంవత్సరం పాటు తల్లిపాలు ఇవ్వడం తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణకు రక్షణ కవచం లాంటిదని జిల్లా సంక్షేమ అధికారిని జే స్వర్ణలత లేనినా పేర్కొన్నారు. స్థానిక భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్ లోని తల్లి పాలిచ్చే గదిని లాంఛనంగా ప్రారంభించి బాలింతలకు తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని మాట్లాడుతూ ప్రసవించిన మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వడాన్ని ప్రారంభించేలా తల్లులకు సహకారం అందించాలని, తల్లిపాలే నవజాత శిశువును అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయని, బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించడం, ఈ ఆరు నెలల్లో బిడ్డ ఎదుగుదల మరి అభివృద్ధికి అవసరమైన పోషకాలన్ని తల్లిపాలలోని లభిస్తాయని, ఇలాంటి ఇతర పదార్థాలు తినిపించకుండా, త్రాగించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే తల్లి బిడ్డల ఆరోగ్య భద్రత ఉంటుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా బిడ్డ పుట్టిన వెంటనే తేనే, పంచదార లాంటి మూఢనమ్మకాలు నమ్మకుండా ముర్రుపాలె ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అర్బన్ సిడిపిఓ, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, మహిళా సాధికారిత జిల్లా బృందం, ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లు గడుస్తున్న కళాశాలకు కనీస నిధులు ఇవ్వకపోవడం ఏమిటి

ప్రజాదివాస్

అశ్వారావుపేట పట్టణంలోఎంతో అర్భాటంగా ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, అధికారుల నిద్రాణస్థితికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా కళాశాలకు కనీస నిధులు విదల్చకపోవడం, ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం చూస్తుంటే ఇది విద్యార్థుల భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధా అని స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. బందెల దొడ్డిలా కళాశాల ఇదా విద్యా వ్యవస్థకు మీరిచ్చే గౌరవం కళాశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు తీవ్ర నిరాశే ఎదురైంది. అడుగుపెడితే చెత్తాచెదారంతో ఒక బందెల దొడ్డిని తలపించేలా ఉన్న గదులను చూసి విద్యార్థులు దిగ్భ్రాంతి చెందారు. బోర్డు లేదు... భవనం లేదు బయటకు కళాశాల అని చెప్పుకోవడానికి కనీసం ఒక పేరు బోర్డు కూడా లేకపోవడం శోచనీయం. సొంత భవనం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాల పై అంతస్తులో అరకొర గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. శుభ్రం చేసేవారే లేరు అడ్మిషన్లు పూర్తయి తరగతులు ప్రారంభమైనా, గదులను శుభ్రపరిచే కనీస పారిశుధ్య సిబ్బంది కూడా లేకపోవడం ఇక్కడి దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది. పడిపోతున్న అడ్మిషన్లు మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. గతేడాది 20 మంది, ఈ ఏడాది 35 మందితో మొత్తం 55 మంది విద్యార్థులు, 7 గురు గెస్ట్ ఫ్యాకల్టీతో మాత్రమే ఈ కళాశాల నామమాత్రంగా నడుస్తోంది. కాకతీయ యూనివర్సిటీ నిద్రపోతోందా అధికారులు ఏం చేస్తున్నారు కళాశాల మంజూరై మూడేళ్లు అవుతున్నా కాకతీయ యూనివర్సిటీ యాజమాన్యం గాఢ నిద్రలో మునిగిపోయిందా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్‌ఛార్జి పాలనతో మభ్యపెడుతున్నారా సత్తుపల్లి జేవియర్ డిగ్రీ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా ఉన్న గోపి ను ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమించారు. రెండు చోట్లా బాధ్యతలు నిర్వర్తించలేక, ఇక్కడ పూర్తిస్థాయి దృష్టి పెట్టలేక కళాశాల వెనుకబడిపోతోంది. పూర్తిస్థాయి ప్రిన్సిపాల్‌ను నియమించడంలో యూనివర్సిటీ, విద్యాశాఖ అధికారులు చూపుతున్న అలసత్వం స్పష్టంగా కనిపిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే హామీలు నీటి మూటలేనా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కళాశాలకు అద్దె భవనాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని చెప్తున్నారు. కానీ ఆ హామీలు ఎప్పుడు కార్యరూపం దాలుస్తాయి ప్రజా ప్రభుత్వం' అని ప్రచారాలు చేసుకోవడమే తప్ప, గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలనే తపన స్థానిక ప్రజాప్రతినిధుల్లో గానీ, ప్రభుత్వంలో గానీ ఏకోశానా కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివరణ


డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల భవనం

ఈ విషయమై కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గోపి ను వివరణ కోరగా సోమవారం నుండి పారిశుధ్య పనులు చేపడతామని, ఇప్పటికీ గెస్ట్ లెక్చర్లను నియమించామని, త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే అద్దె భవనాన్ని ఏర్పాటు చేయిస్తామని చెప్పారని, పట్టణ ప్రజలందరి సహాయ సహకారాలు అందించాలని, ప్రిన్సిపాల్ కోరారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే పోరాటం తప్పదు! అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తక్షణమే సొంత భవనం, అవసరమైన నిధులు మంజూరు చేయాలని, పూర్తిస్థాయి సిబ్బందిని, పారిశుధ్య కార్మికులను నియమించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని, కాకతీయ యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వదిలి స్పందించకపోతే అశ్వారావుపేట విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

# పాత పాల్వంచ 46వ డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**– ప్రజా సమస్యల పరిష్కారానికై కృషిచేస్తా విమలాదేవి**

**– డివిజన్ లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించిన విమలాదేవి**

ప్రజాదివాస్



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని పాత పాల్వంచ 46వ డివిజన్ లో కార్పొరేటర్ కొత్వాల విమలదేవి విస్తృతంగా పర్యటించారు . శనివారం డివిజన్ లోని గడియకట్ట, నాయుడుపేట లో పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయం పరిసరాల్లో పారిశుధ్య పనులను, బోర్లు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ పాత పాల్వంచలో 46వ డివిజన్ లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలకు ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది యూసూబ్, జాకీర్, కృష్ణ గ్రామస్తులు మసనం శరత్, సాగర్, పాశం పార్వతమ్మ, వనమా రమణయ్య, బర్ల ప్రమీల, తలారి సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న సాగునీటి పనులు పూర్తి చేస్తాం..

**– గత ప్రభుత్వ కాలంలో సాగునీటి అవసరాలు పట్టించుకొని నాయకులు..**

**– స్తంభంపల్లి చెరువును పరిశీలించిన మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్**

ప్రజాదివాస్

ధర్మపురి నియోజక వర్గంలో గోదావరి పక్కనే ఉన్నప్పటికీ గత ప్రభుత్వ కాలంలో రైతులకు అవసరమైన సాగునీటి పనులను పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభం పల్లి గ్రామంలోని చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ధర్మపురి నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని అన్నారు. నియోజకవర్గంలో కీలకమైన రోళ్ళ వాగు ప్రాజెక్టు అంచనాలు పెంచి ప్రాజెక్టు పూర్తి చేయకుండా వదిలేశారని అన్నారు. అక్కపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి 2027 జనవరి 27 వరకు నీటిని ఎత్తిపోస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్తంభంపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు స్థంభంపల్లి చెరువు మత్తడి మరమ్మత్తు, తుముల వెడల్పు మరమ్మతుకు రూ. 5 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. గొల్లపల్లి మండలంలోని యశ్వంతరావుపేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం రిజర్వాయర్ నుండి ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. బొమ్మరెడ్డిపల్లి కొత్తపల్లి వరకు కాల్వ పనులు పూర్తి చేస్తామని నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ శర్మ స్థానిక సర్పంచ్ భూపెల్లి రాజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్ ఏఎంసీ చైర్మన్ గొల్ల తిరుపతి స్థానిక ఉపసర్పంచ్ గంగయ్య స్థానిక ఆలయ చైర్మన్ చింతల రాజయ్య యువ నాయకుడు అవ్వ సాయి వెంకటాపూర్ సర్పంచ్ బిల్లకూరు తిరుపతి సందీప్ రెడ్డి దావుల శశి పాకాల నరేష్ చంబర్తి కొమురయ్య న్యాయవాదులు జాజాల రమేష్ గొంటి కిరీటి పాదం సత్తయ్య స్థానిక తాసిల్దార్ శేఖర్ ఎంపీడీవో పాడి వెంకట ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దీపావళికి 'సూర్య 47'



కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్పు' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.

# కార్తి 'సర్దార్2' టీజర్ వచ్చేసింది

కార్తి కథానాయకుడిగా నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్'. పీఎస్ మిత్రన్ దర్శకుడు. 2022లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎంతటి ఘన విజయాన్ని అందుకుందో తెలిసిందే. ఇప్పుడు దానికి కొనసాగింపుగా 'సర్దార్2' రాబోతోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం శుక్రవారం టీజర్‌ను విడుదల చేసింది. ఫస్ట్ పార్ట్‌కు మించి థ్రిల్ పంచేలా సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఎస్‌జే సూర్య ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ మూవీలో రాశీఖన్నా, రజీషా విజయన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# 'టాక్సిక్'లో నదియా పాత్రను అందుకే ఎంచుకున్నా: కియారా అడ్వాణీ



భిన్నమైన పాత్రల్లో నటించడం తనకిష్టమంటున్నారు బాలీవుడ్ బ్యూటీ కియారా అడ్వాణీ . ప్రస్తుతం ఈ భామ 'టాక్సిక్' చిత్రంలో నటిస్తున్నారు. యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో కియారా 'నదియా' అనే పాత్రను పోషిస్తున్నారు. అయితే, గతంలో ఈ సినిమాలోని 'తబాహీ' పాట, పోస్టర్‌తో పాటు కియారా పాత్రపై కొన్ని విమర్శలు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో దీనిపై పెద్ద చర్చ నడిచింది. ఈ విమర్శలను ఆమె కొట్టిపారేసినప్పటికీ.. అసలు ఆ పాత్రను ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చిందో కియారా తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. దర్శకురాలు గీతూ మోహన్ దాస్ చెప్పిన కథ తనపై ప్రభావం చూపిందని తెలిపారు. "కథ విన్నప్పుడు నా పాత్రను తీర్చిదిద్దిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. ఒక నటిగా నేను కోరుకునే అన్ని కోణాలు ఆ పాత్రలో ఉన్నాయి. ఒకే పాత్రలో బలం, బలహీనత, పిచ్చి, సున్నితత్వం ఇలా అన్ని భావాలను చూపించే అవకాశం దక్కింది. ఇలాంటి పాత్ర చేయడం ప్రతి నటికీ ఓ కల. నా కెరీర్‌లో ఇలాంటి క్లిష్టమైన పాత్రను పోషించగలననే ధైర్యం కలిగింది. అందుకే ఈ పాత్రని వెంటనే ఎంచుకున్నా. మహిళలను ఒకే తరహా పాత్రల్లో బంధించి చూపించడం నాకిష్టం ఉండదు. ఈ సినిమాలో నాతో పాటు నయనతార, హుమా ఖురేషీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్ తదితరులు నటిస్తున్నారు. వీరందరితో కలిసి పనిచేయడం సరికొత్త అనుభూతినిచ్చింది. ప్రతి ఒక్కరూ తమదైన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇంతమంది అద్భుతమైన మహిళలు ఒకే సినిమాలో కనిపించడం ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది. ఈ సినిమా కోసం సెట్‌లో ప్రతి ఒక్కరూ తమ పరిమితులను దాటి కష్టపడ్డారు. సినిమాపై నాకు ఇష్టం కలగడానికి ఇలాంటి క్షణాలే కారణం" అని ఆమె పేర్కొన్నారు.యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ 'టాక్సిక్' చిత్రానికి యశ్, గీతూ మోహన్ దాస్ కలిసి కథను అందించారు. ఈ భారీ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ, మలయాళ తదితర భాషల్లో విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సెప్టెంబరులో మొదలు.. జనవరికి పూర్తి!



కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా అక్టోబరు నాటికి పూర్తి కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఈ సినిమా దాదాపు ముగింపు దశకు చేరుకుందని.. తాను సెప్టెంబరు నుంచి ఈ చిత్ర నేపథ్య సంగీత పనుల్ని ప్రారంభించనున్నానని తెలిపారు. జనవరి నాటికి ఈ పనులు పూర్తవుతాయని.. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టత ఇచ్చారు. ప్రపంచంతో పాటు కాలాన్ని చుట్టేసే సాహసికుడి కథగా ఈ సినిమా ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. మహేశ్ ఇందులో రుద్రగా.. శ్రీరాముడిగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఆగస్టు 9న ఆయన పుట్టినరోజు నేపథ్యంలో.. ఈ సినిమా నుంచి ఏదైనా కొత్త అప్‌డేట్ బయటకొచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# నాలో ఆత్మవిశ్వాసం నింపిన క్షణం: ప్రీతి ముకుందన్



తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అంటోంది అందాల తార ప్రీతి ముకుందన్. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. "మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదు?' అని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టాన"ని అంది.



# ఇది రాముడి యుగానికి ఆరంభం



సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో 'రామాయణ' ఒకటి. నితేశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రని సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడిగా ఓ ప్రధాన పాత్రలో నటిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. "దేవలోకం.. భూలోకం.. పాతాళ లోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం. రావణ రాజ్యం" అంటూ రావణుడిగా యశ్ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్.. చూపుతిప్పుకోనివ్వని విజువల్స్‌తో ఆద్యంతం కట్టిపడేసింది. "సృష్టికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా.. విష్ణు భగవానుడు అవతారమెత్తి లోకాన్ని రక్షించాడు" అంటూ శ్రీరాముడిగా రణ్‌బీర్‌ను పరిచయం చేసిన తీరు.. ఖడ్గం పట్టిన యోధురాలిలా సీత పాత్రలో సాయిపల్లవిని చూపించిన విధానం ఆకట్టుకున్నాయి. ఇక శూర్పణఖ ముక్కు కోసే ఎపిసోడ్.. సీతాపహరణ సమయంలో రావణుడికి – జటాయువుకు మధ్య సాగిన పోరు.. రామ – రావణ యుద్ధం.. ఇలా ట్రైలర్‌లో కనిపించిన ప్రతి సీక్వెన్స్ సినిమాపై అంచనాల్ని రెట్టింపు చేసేలా ఉంది. టీజర్‌కు వచ్చిన విమర్శల్ని దృష్టిలో పెట్టుకున్న చిత్ర బృందం ఈసారి విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్‌ని బట్టి అర్థమవుతోంది. "ఇది రాముడి యుగానికి ఆరంభం" అంటూ ఆఖర్లో వినిపించిన డైలాగ్ ట్రైలర్‌కి ఆకర్షణగా నిలిచింది.